# భారత్-చైనా సరిహద్దు వ్యవహారాల సమన్వయ మరియు సంప్రదింపుల వర్కింగ్ మెకానిజం సమావేశము

అక్టోబర్ 17, 2014

భారత్-చైనా సరిహద్దు వ్యవహారాల సమన్వయ మరియు సంప్రదింపుల వర్కింగ్ మెకానిజం సమావేశము న్యూ ఢిల్లీ లో 16-17 అక్టోబర్, 2014 న జరిగింది. విదేశాంగ శాఖ, రక్షణ శాఖ మరియు గృహ మంత్రాలయ ప్రతినిధులతో పాటు ఇండియన్ ఆర్మీ మరియు ఇండో-టిబెటన్ బార్డర్ పోలీసు ప్రతినిధులతో కూడిన భారత్ డెలిగేషన్ కు విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి (ఈస్ట్ ఆసియా) శ్రీ ప్రదీప్ కుమార్ రావత్ నేతృత్వం వహించారు. చైనీస్ డెలిగేషన్ కు చైనా విదేశీ శాఖ బౌండరీ మరియు ఓషనిక్ ఎఫైర్స్ డైరెక్టర్ జనరల్ శ్రీ కూయంగ్ యుజింగ్ నేతృత్వం వహించగా, దానిలో వారి విదేశాంగ శాఖ మరియు నేషనల్ డిఫెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చర్చలు స్పష్టమైన మరియు నిర్మాణాత్మక ధోరణిలో జరిగాయి. పశ్చిమ సెక్టార్ లో ఇటీవల ఇద్దరి మధ్య తలెత్తిన సమస్యలను విజయవంతముగా అధిగమించిన తరువాత సరిహద్దు ప్రాంతములలో శాంతి మరియు ప్రశాంతత నిలిపి వుంచటానికి సంబంధించి అనేక విషయాలపై ఇరు పక్షాలు చర్చించాయి. ఈ సందర్భముగా మరిన్ని కాన్ఫిడెన్స్ బిల్డింగ్ మెజర్స్ పై వారు ఆమోదించి వాటిని త్వరలో అమలు చేయాలని అంగీకరించారు. ఇరు పక్షాల ఆర్మీ ముఖ్యాలయాలు మరియు ఫీల్డ్ కమాండర్ల మధ్య ఎప్పటికప్పుడు ముఖాముఖీ; సరిహద్దు దళాల సమావేశానికై అదనపు కేంద్రాలు మరియు పరస్పర అంగీకారమైన ఇరుపక్షాల ఫార్వార్డ్ పోస్ట్ ల మధ్య మరింత టెలీకమ్యూనికేషన్ బంధాలు, పైన అంగీకరించిన కాన్ఫిడెన్స్ బిల్డింగ్ చర్యల్లో కొన్ని. సరిహద్దు వద్ద ఉత్పన్నమయ్యే పరిస్థితులను చక్కబరచటములో ఈ చర్యలు సహాయ పడగలవు.

ఇరు పక్షాలు ఈ మెకానిజం యొక్క ప్రాముఖ్యత ను నొక్కి వక్కాణించి సరిహద్దు వ్యవహారాలను నడుపుటకు ఇది ఒక ముఖ్యమైన మెకానిజంగా ఏర్పడిందని అంగీకరించాయి.

వర్కింగ్ మెకానిజం తరువాయి సమావేశము పరస్పర అంగీకారమైన తేదీలలో జరుగుతుంది.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 17, 2014